క్లుప్తంగా

విద్యకు ప్రాధాన్యం



గురజాల: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యకు ప్రాధాన్యమిస్తూ పాలన అందిస్తున్నారని వైఎస్సార్ సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి యెనుముల మురళీధర్‌రెడ్డి అన్నారు. నగర పంచాయతీలోని అక్షర పాఠశాలలో బుధవారం ఆవిష్కార్ 2023 సైన్స్ ఎగ్జిబిషన్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చిట్టి చేతులతో చేసిన ప్రాజెక్టులు ఎంతో బాగున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ వైస్ చైర్‌పర్సన్ షేక్ బడేజానీ, యెనుముల సైదారెడ్డి, గువ్వల చిన వీరారెడ్డి, పాఠశాల హెచ్‌ఎం పోట్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా పునఃప్రతిష్ఠా మహోత్సవం

గురజాల: పట్టణంలోని ఆంజనేయస్వామి దేవాలయ పునఃప్రతిష్ఠా మహోత్సవం బుధవారం వైభవంగా జరిగింది. రెండు రోజులుగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ముందుగా విఘ్నేశ్వరుడు, సరస్వతీదేవి, కలశాల ప్రతిష్ఠా మహోత్సవం చేపట్టారు. అర్చకులు వేదమంత్రాలు, మేళ తాళాల మధ్య కార్యక్రమాలను జరిపించారు. భక్తులు స్వామిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం జరిగింది.

అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు



మాచర్ల: పట్టణంలోని శ్రీశైలం రోడ్డులో వేంచేసియున్న అయ్యప్పస్వామి దేవాలయంలో బుధవారం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జన్మదినం సందర్భంగా ప్రత్యేకంగా అలంకరించి, ద్రవ్యాభిషేకాలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం స్వామివారికి పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు బత్తిపాటి శ్రీనివాస శర్మ, అధ్యక్షులు ఆత్మకూరి పూర్ణచంద్రరావు, మారం శ్రీనివాసరావు, బచ్చు శ్రీనివాసరావు, నేరెళ్ళ సాంబశివరావు, మహంకాళి శ్రీనివాసరావు, కొత్తూరి బాల వెంకట కోటేశ్వరరావు పాల్గొన్నారు.

కల్యాణ మండపానికి శంకుస్థాపన



మాచర్ల: పట్టణంలోని పాత మాచర్లలో శ్రీగంగా పార్వతి సమేత నగరేశ్వరస్వామి దేవాలయ ఆవరణలో బుధవారం కల్యాణ మండపానికి శంకుస్థాపన నిర్వహించారు. ఆలయ అర్చకులు వంశీ కృష్ణ ఆధ్వర్యంలో పూజలు జరిపి నూతన కల్యాణ మండప నిర్మాణానికి పూజా కార్యక్రమాలు జరిపారు. అన్నదానం చేశారు. ఆలయ కమిటీకి చెందిన శ్రీనివాసశర్మ, మారం ప్రసాద్, వాసు, పోలూరి నరసింహరావు, పోలా శ్రీను, చిల్లంచర్ల సత్యనారాయణ, గోపవరపు నాగేశ్వరరావు, కంభంపాటి అమర్, చుండూరు వెంకటేశ్వర్లు, కూనిశెట్టి వెంకటేశ్వర్లు, పోలిశెట్టి చంద్రశేఖర్, పలువురు ఆర్య వైశ్యులు పాల్గొన్నారు.

ఇద్దరికి తీవ్ర గాయాలు

దాచేపల్లి: ద్విచక్ర వాహనాన్ని ట్రాక్టర్ ఢీకొట్టిన ఘటన బుధవారం దాచేపల్లిలో జరిగింది. దాచేపల్లి సమీపంలోని ఓ మిల్లులో పని చేస్తున్న ముగ్గురు కార్మికులు ద్విచక్ర వాహనంపై వస్తున్నారు. ఓ ట్రాక్టర్ మిర్చి లోడ్‌లో రాంగ్ రూట్‌లో వస్తుంది. ట్రాక్టర్ ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టడంతో ఇద్దరు కూలీలు తీవ్రంగా గాయపడ్డారు. 108 వాహనం ద్వారా గురజాల ప్రభుత్వ వైద్యశాలకు వారిని తరలించి, ప్రాథమిక చికిత్స అందించారు. మెరుగైన వైద్యం కోసం గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఘటనా స్థలాన్ని ఎస్‌ఐ సంధ్యారాణి పరిశీలించారు.

ఆమె సేవలను గుర్తించి, సత్కరించి..

- ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం
- ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో మహిళా ఉద్యోగులకు సన్మానం



మున్సిపల్ కార్యాలయంలో ప్రతిభావంతులైన మహిళలకు సత్కారం

మాచర్ల: పట్టణంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఆయా సంస్థల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. పురపాలక సంఘ కార్యాలయంలో కమిషనర్ ఈవీ రమణబాబు ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని మున్సిపల్ వైస్ చైర్మన్ పోలూరి నరసింహరావు, కౌన్సిలర్ పోలా శ్రీను, గట్లా అరుణ కోటిరెడ్డి, అనంతరావమ్మ, మహిళా కౌన్సిలర్లు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడ్పీ బాలికోన్నత పాఠశాల హెచ్‌ఎం ఐవీ నాగమణి, సబ్ రిజిస్ట్రార్ ప్రశాంతి, షేక్ పాహీమా, డాక్టర్ ప్రసన్న, బత్తుల వాణి, డాక్టర్ శివలీల, ఎం.వెంకట్రావమ్మ, బూదాల మరియమ్మ, కిడ్స్ పాఠశాల డాన్స్ టీచర్ తమ్మిశెట్టి సీతారావమ్మను ఘనంగా సత్కరించారు. వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు, ఆర్పీలను సత్కరించి అభినందించారు. మెప్మా ప్రాజెక్టు అధికారి సుబ్బారావు, ఆర్పీలు పాల్గొన్నారు. పట్టణంలోని వెలుగు కార్యాలయంలో మహిళా దినోత్సవాన్ని మాచర్ల మున్సిఫ్ మెజిస్ట్రేట్ జూనియర్ సివిల్ జడ్జి మధుబాబు అధ్యక్షతన నిర్వహించారు. ఎంపీపీ బూడిద మంగమ్మ, రామకృష్ణ సేవా సమితి అధ్యక్షుడు మెట్టు గోవిందరెడ్డి, సీనియర్ న్యాయవాది జీవీ, వెలుగు అధికారిణి శ్రీలక్ష్మి పాల్గొన్నారు. వాసవి క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక వృద్ధాశ్రమంలో పలువురు మహిళలను అధ్యక్షుడు ఓరుగంటి చెన్నకేశవరావు ఘనంగా సత్కరించారు. అలాగే జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయి మార్కొండారెడ్డి, ఏఎంసీ చైర్మన్ తాడి వెంకటేశ్వరరెడ్డి ముఖ్య అతిథులుగా చక్రధర్ డిగ్రీ కళాశాలలో వెలుగు పీడీ శ్రీలక్ష్మిని, లయన్స్ క్లబ్ ఆఫ్ పల్నాడు సభ్యులు మహిళలను సన్మానించారు.

అన్ని రంగాల్లో రాణించాలి..

దాచేపల్లి: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని నగర పంచాయతీ చైర్‌పర్సన్ కొప్పుల సుబ్బమ్మ పేర్కొన్నారు. మహిళా దినోత్సవం కార్యక్రమాన్ని దాచేపల్లిలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. మహిళలు అభివృద్ధి చెందినప్పుడే సమాజం, కుటుంబం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళల అభివృద్ధికి కృషి చేస్తున్నారని, రాజకీయ పదవుల్లో కూడా పురుషులతో సమాన అవకాశాలను కల్పిస్తున్నారని తెలిపారు. ఆమెతో పాటు కమిషనర్ అనిశెట్టి శ్రీవిద్య, ఎస్‌ఐ సంధ్యారాణి, పీహెచ్‌సీ డాక్టర్ సుచరిత, కౌన్సిలర్ మందపాటి సౌజన్య, ఏఎంసీ డైరెక్టర్ యర్రంశెట్టి నాగలక్ష్మిని డ్వాక్రా మహిళలు సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మూలగొండ్ల ప్రకాష్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యుడు కొప్పుల సాంబయ్య, మెప్మా ఏపీఎం జానీ, సీఓ విజయలక్ష్మి, నాయకులు కొప్పుల రవికుమార్, దేవళ్ల వీరాస్వామి, కుందురు తిరుపతిరెడ్డి, మందపాటి వీరారెడ్డి, కొత్వాల్ సైదా, అంబటి ఆంజనేయులు, పాడి రామకోటయ్య, కొప్పుల రామకృష్ణా, కొప్పుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ మహిళ.. ఏఎస్‌డబ్ల్యూఓ



దివ్యాంగ మహిళలకు దుప్పట్లు, చీరల పంపిణీ

గురజాల: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదర్శ మహిళా అవార్డును ఏఎస్‌డబ్ల్యూఓ సుజాత కుమారి కలెక్టర్ లోతేటి శివశంకర్ చేతుల మీదుగా బుధవారం అందుకున్నారు. జిల్లా కేంద్రం నరసరావుపేటలో జరిగిన వేడుకల్లో ఆదర్శ మహిళా అవార్డు తీసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని సుజాత కుమారి తెలిపారు. ఆమెకు పలువురు వార్డెన్లు శుభకాంక్షలు తెలిపారు.

అన్ని రంగాల్లో ముందుండాలి..

మాచర్ల: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని మూడు జిల్లాల జోనల్ యూత్ ఇన్‌చార్జి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి అన్నారు. బుధవారం మహిళా దినోత్సవం సదర్భంగా పల్నాడు జిల్లా నూతన కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. జిల్లా ఓబీసీ మహిళా అధ్యక్షురాలు గంజర్ల లక్ష్మి అధ్యక్షత వహించారు. పీవీఆర్ మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మహిళలకు సముచిత స్థానం కల్పించారన్నారు. మహిళా సంఘ సభ్యులు షేక్ సబీనా బీబి, పిన్నింటి భవాని, మేకపోతుల నాగలక్ష్మి, కంచర్ల భారతి, పులిచర్ల సుజాత, షేక్ ముంతాజ్ బేగంలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ నాయకులు పాల్గొన్నారు.

మహిళల హక్కులకు ప్రాధాన్యమివ్వాలి

రెంటచింతల: భారత రాజ్యాంగం మహిళలకు కల్పించిన హక్కులకు సమాజంలో ప్రతి ఒక్కరూ ప్రాధాన్యతనిచ్చి వారిని గౌరవించినప్పుడే మంచి వ్యవస్థ ఏర్పడుతుందని గురజాల అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎ.మంజులత అన్నారు. బుధవారం జాతీయ మహిళా కమిషన్ సౌజన్యంతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి.వెంకటేశ్వర్లు అధ్యక్షతన స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మహిళా దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సెయింట్ జోసఫ్ ఉన్నత పాఠశాలలో యూటీఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ దాసరి చౌడేశ్వరి పాల్గొని, మాట్లాడారు. అనంతరం జడ్జి మంజులతని, ఎంపీపీ దాసరి చౌడేశ్వరిని వెలుగు సమాఖ్య మహిళలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూజల పుష్పావతి రామయ్య, నరమాల హనుమంతు రావు, వెలుగు ఏపీఎం ఎం. చిన్నబాబు, మండల సమాఖ్య అధ్యక్షురాలు అంజమ్మ, న్యాయవాదులు కలివేల ప్రభుదాసు, షేక్ జానీబాషా, యూటీఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధే దేశాభివృద్ధి

మాచర్ల రూరల్: సమాజంలో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని, వారి రక్షణ కోసం ప్రత్యేక చట్టాలు ఉన్నాయని జూనియర్ సివిల్ జడ్జి సి.మధుబాబు తెలిపారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో న్యాయ సేవాధికార సంస్థ నేతృత్వంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని, ఆయన మాట్లాడారు. . మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కట్టా కాళిదాసు మహిళల రక్షణ చట్టాలు, సీనియర్ న్యాయవాది ఎస్‌బీ ఝాన్సీ గృహహింస, ఈవ్‌టీజింగ్ వంటి చట్టాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ న్యాయవాది జి.వెంకటేశ్వర్లు, ఏరియా కో-ఆర్డినేటర్ శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

మహిళలు ముందు ఉండాలి

పిడుగురాళ్ల: మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని మన్నెం పుల్లారెడ్డి హైస్కూల్ హెచ్‌ఎం లింగాల ధనలక్ష్మి తెలిపారు. పట్టణంలోని పల్నాడు ఒయాసిస్‌లో బుధవారం చింతలపూడి చారిటబుల్ ట్రస్టు, పల్నాడు హాస్పిటల్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా 20 మంది గర్భిణులకు సామూహిక సీమంతం నిర్వహించారు. మన్నెం పుల్లారెడ్డి హైస్కూల్ హెచ్‌ఎం లింగాల ధనలక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎస్.నాగమణి, వైద్యులు డాక్టర్ చింతలపూడి రమ్య హారిక, డాక్టర్ చింతలపూడి అశోక్‌కుమార్, అడ్వకేట్ నవ్య, సామాజిక కార్యకర్త షాఫియా పాల్గొన్నారు.

మహిళా సాధికారతతో సమాజాభివృద్ధి

మాచవరం: మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ వృద్ధి సాధించినప్పుడే సమాజాభివృద్ధి సాధ్యమని జెడ్పీటీసీ శివాయాదవ్, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ దారం లచ్చిరెడ్డి అన్నారు. స్థానిక మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఉత్తమ సేవలు అందించిన పలువురిని సన్మానించి, జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సింగరయ్య, మండల సమాఖ్య అధ్యక్షురాలు ధనలక్ష్మి, ఏపీఎం శివబాబు, సీసీలు, యానిమేటర్లు పాల్గొన్నారు.



మహిళలను సత్కరించిన పీవీఆర్



చైర్మన్ కొప్పుల సుబ్బమ్మకు సన్మానం



మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి ఎ.మంజులత

రైతుల శ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యం

ఆర్బీకేను ప్రారంభించిన ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి



రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాసు

గురజాల: రైతుల శ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని తేలుకుట్ల గ్రామంలో రైతు భరోసా కేంద్రాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు కళ్లలో ఆనందం చూడాలనే ఏకైక లక్ష్యంతో పలు పథకాలను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వంలో రైతులకు ఏ చిన్న పని కావాలన్నా మండల కేంద్రాలకు పరిగెత్తాల్సివచ్చేదన్నారు. నేడు గ్రామంలోనే అన్నీ సేవలు.. రైతు భరోసా కేంద్రాలు, సచివాలయాలతో అందుతున్నాయన్నారు. పాలన మరింత సులభతరం చేసిన నాయకుడిగా సీఎం వైఎస్ జగన్ చిరస్థాయిగా నిలిచిపోతున్నారన్నారు. విత్తు నుంచి పంట దిగుబడి ఇంటికి వచ్చే వరకు సమస్యలన్నీ గ్రామస్థాయిలోనే పరిష్కరించుకునే విధంగా రైతుభరోసా కేంద్రాలు ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి యెనుముల మురళీధర్ రెడ్డి, సీనియర్‌నాయకుడు కొమ్మినేని వెంకటేశ్వర్లు , ఎంపీపీ కొమ్మినేని నారాయణమ్మ బుజ్జి, మండల కన్వీనర్ సిద్దాడపు గాంధీ, పట్టణ కన్వీనర్ కె.అన్నారావు, జెడ్పీటీసీ ఆరికట్ల శ్రీనివాసరెడ్డి, తేలుకుట్ల సర్పంచ్ తగుళ్ల వెంకమ్మ లక్ష్మయ్య, వైస్ సర్పంచ్ సన్నల కోటేశ్వరమ్మ కొండలు, గురజాల ఏఎంసీ చైర్మన్ కలకండ అంద్రెయ్య, వైస్ చైర్మన్ తగుళ్ల పెద్ద పిచ్చయ్య, ఉడుముల శ్రీనివాసరెడ్డి, దుర్గెంపూడి రామిరెడ్డి, దొడ్డ నాగార్జునరెడ్డి, ఉడుముల శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వరెడ్డి, ఎంపీటీసీ అంజమ్మ వెంకటరెడ్డి, పుల్లారెడ్డి, రాఘవరెడ్డి, చల్లా వెంకటేశ్వర్లు, దాసరి లక్ష్మయ్య, ఎస్టీ విభాగం నాయకుడు బాణావత్ నాగేశ్వరరావు నాయక్, కో-ఆప్షన్ సభ్యుడు షేక్ పీర్ అహ్మద్, చలవాది నారాయణ పాల్గొన్నారు.

సమన్వయంతో ట్రాఫిక్‌కు చెక్..



సమావేశంలో మాట్లాడుతున్న సీఐ జయకుమార్, ఎస్‌ఐ సతీష్

దుర్గి: ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీనిదానంపాటి శ్రీలక్ష్మి అమ్మవారి తిరునాళ్ల సందర్భంగా ట్రాఫిక్ సమస్యను సమన్వయంతో పరిష్కరించి, జాతరను విజయవంతం చేయాలని కారంపూడి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ డి. జయకుమార్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఆలయం ప్రాంగణంలో కుంకుమ బండ్ల నిర్వాహకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని, మాట్లాడారు. ఈ నెల 12న నిర్వహిస్తున్న జాతరకు వచ్చే భక్తులతో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చూడాలన్నారు. గతేడాది 28 కుంకుమ బండ్లు ఏర్పాటు కాగా ఈసారి 33 కుంకుమ బండ్లు ఆలయానికి వచ్చే అవకాశముందన్నారు. ఎస్‌ఐ కె సతీష్ మాట్లాడుతూ అనుమతులు లేకుండా ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అడిగొప్పల సర్పంచ్ నాలి రామయ్య, వైఎస్సార్ సీపీ మండల పార్టీ కన్వీనర్ ఉన్నం పెద్దబ్బాయి, జంగా యలమంద, రాయల మధుబాబు, అడిగొప్పల, ఓబులేశునిపల్లె, గ్రామాలకు చెందిన నిర్వాహకులు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కౌమార విద్యపై శిక్షణ



వర్చువల్ విధానంతో శిక్షణ కల్పిస్తున్న దృశ్యం

యడ్లపాడు: బాలబాలికలకు కౌమర విద్యపై సమగ్ర అవగాహన కలిగి ఉన్నప్పుడే ఆకర్షణ, వేధింపులు, ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉండదని ఎస్‌సీఈఆర్‌టీ అధ్యాపకులు భానుమతి, పద్మావతి తెలిపారు. ఎస్‌సీఈఆర్‌టీ ఆదేశాల ప్రకారం జిల్లా విద్యా శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చారు. గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల పరిధిలోని 84 ఉన్నత పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులకు మండలంలోని బోయపాలెం డైట్ కళాశాలలో కౌమార విద్యపై వర్చువల్ విధానంలో మాస్టర్ ట్రైనింగ్ క్లాసుల్ని నిర్వహించారు. ప్రధానంగా కౌమార దశలో వివాహం, గర్భధారణ జరగకుండా నిరోధించుట, బాధ్యతాయుతమైన లైంగిక ప్రవర్తనపై విద్యార్థిని, విద్యార్థులు అవగాహన కల్పించాల్సిన అంశాలను ఆన్‌లైన్ ద్వారా విశదీకరించారు. ఇందులో శిక్షణ పొందిన ఉపాధ్యాయులు తమ పాఠశాలల్లోని 8, 9, 10 తరగతుల వారికి సమగ్ర అవగాహన కల్పించాలని తెలిపారు. వీరితో పాటు డైట్‌కళాశాల అధ్యాపకులు యోగేశ్వరరావు, డాక్టర్ కె.ప్రసాదరావు, తోకల శ్రీనివాస్, పి.లలిత కుమారి, డాక్టర్ ఎం.సౌజన్య బాల్య వివాహాలు నిరోధించుట, అక్రమ మానవ తరలింపు, విద్య చట్టం తదితర హక్కులతో పాటు వివిధ పాఠ్యాంశాలపై అవగాహన కల్పించారు. డైట్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్‌ఎం సుభాని పర్యవేక్షించారు.

వైభవంగా లక్ష్మీతిరుపతమ్మ తిరునాళ్ల

అచ్చంపేట: కోనూరులో స్వయంభుగా వెలసిన లక్ష్మీ తిరుపతమ్మతల్లి తిరునాళ్ల మహోత్సం బుధవారం ఘనంగా జరిగింది. గ్రామ నడిబొడ్డున కుంటలో అమ్మవారు వెలిశారు. భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. గోపయ్య సమేత తిరుపతమ్మతల్లికి కల్యాణం నిర్వహించారు. పొంగళ్లు పొంగించి, మొక్కులు తీర్చుకున్నారు. గ్రామస్తులు మూడు విద్యుత్ ప్రభలను నిర్మించి తమ భక్తిని చాటుకున్నారు. ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ఉత్సవాలకు హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి ఆశీర్వాదం పొందారు. భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి, దర్శించుకున్నారు.

పిడుగురాళ్ల పట్టణ సీఐగా పీవీ ఆంజనేయులు



సీఐ ఆంజనేయులు

పిడుగురాళ్ల: పిడుగురాళ్ల పట్టణ సీఐగా పీవీ ఆంజనేయులు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన పిడుగురాళ్ల రూరల్ సీఐగా బాధ్యతలు నిర్వహించారు. పట్టణ సీఐగా విధులు నిర్వహిస్తున్న మధుసూదనరావు గుంటూరు సీఐగా బదిలీఅయ్యారు. ఈ సందర్భంగా సీఐ ఆంజనేయులు మాట్లాడుతూ శాంతి భద్రతలకు ఎవరు విఘాతం కలిగించవద్దని కోరారు. అసాంఘిక కార్యకలాపాలను సహించేది లేదన్నారు.

సీజనల్ వ్యాధుల నివారణకు చర్యలు



పీహెచ్‌సీలో సిబ్బందితో మాట్లాడుతున్న ఎంపీడీఓ కోటేశ్వరరావు

మాచర్ల రూరల్: వాతావరణంలో వచ్చిన మార్పుల దృష్ట్యా సీజనల్ వ్యాధుల నివారణకు వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీఓ కోటేశ్వరరావు కోరారు. బుధవారం మండలంలోని కొత్తపల్లి, కొప్పునూరు, తాళ్ళపల్లి పీహెచ్‌సీలను ఆకస్మికంగా ఆయన తనిఖీ చేశారు. సిబ్బందితో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో సీజనల్ వ్యాధుల దృష్ట్యా ప్రతి ఇంటికీ ఖచ్చితంగా సర్వే నిర్వహించి తగు నివారణకు మందులు అందించాలని ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఎంపీటీసీ సభ్యుడు జ్ఞానయ్య మృతి



అచ్చంపేట: గ్రంథశిరి ఎంపీటీసీ సభ్యుడు చిల్కా జ్ఞానయ్య (45) బుధవారం గుండెపోటుతో మృతి చెందారు. ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మృతదేహాన్ని సందర్శించి, పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తన సంతాపం తెలిపారు. పార్టీ పరంగా కుటుంబాన్ని ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఆయన వెంట క్రోసూరు ఏఎంసీ చైర్మన్ ఈదా సాంబిరెడ్డి, మండల పార్టీ కన్వీనర్ చిల్కా చంద్రయ్య, ఎంపీపీ భూక్యా రజనీ నాయక్, రావెళ్ల శ్రీనధర్, మేకల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పేదలకు వైద్య సేవలు

పిడుగురాళ్ల: పట్టణంలోని పల్నాడు హాస్పిటల్‌లో బుధవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వందమందికి ఉచితంగా వైద్య సేవలు అందించి వారికి మందులను ఉచితంగా అందజేసినట్లు డాక్టర్ చింతలపూడి అశోక్‌కుమార్ తెలిపారు. డాక్టర్ చింతలపూడి రమ్య హారిక, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వధువుకి పెళ్లి కానుక..



పెళ్లి కానుక అందజేస్తున్న అశోక్ కుమార్

పిడుగురాళ్ల: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని శ్రీనివాస కాలనీకి చెందిన వధువు మర్రి పూడి శివపార్వతికి కల్యాణ కానుకను చింతలపూడి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో అందజేశారు. బంగారు మంగళ సూత్రం, చీరె అందజేశారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎస్.నాగమణి, అడ్వకేట్ నవ్యా తదితరులు పాల్గొన్నారు.

అడిగొప్పలలో అభివృద్ధి పరుగులు

- నిదానంపాటి శ్రీలక్ష్మి అమ్మవారి ఆలయానికి నూతన హంగులు
- రూ.5 కోట్లతో అభివృద్ధి పనులు పూర్తి



దేవాలయం వ్యూ

దుర్గి: ప్రసిద్ధిగాంచిన అడిగొప్పల శ్రీ నిదానంపాటి శ్రీలక్ష్మి అమ్మవారి ఆలయాభివృద్ధి శరవేగంగా సాగుతోంది. ఆలయ ఆవరణలో పలు భవనాలు నిర్మించి, మౌలిక సౌకర్యాలు కల్పించారు. ఈ నెల 12న జరగనున్న జాతరకు అన్ని ఏర్పాట్లు చేశారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చాక దాదాపుగా రూ.5కోట్లకు పైగా అభివృద్ధి పనులు పూర్తి చేశారు. గత ప్రభుత్వంలో కాగితాలకే పరిమితమైన అభివృద్ధి.. నేడు కార్యరూపం దాల్చింది. ఆలయం ముందు రూ. 1.30కోట్లతో భారీ ప్రహరీ నిర్మించారు. అడిగొప్పల నుంచి దేవాలయానికి వచ్చే ప్రధాన రహదారి మధ్యలో రూ.29లక్షలతో కల్వర్టులు నిర్మించారు.

ఎమ్మెల్యే పిన్నెల్లి ప్రత్యేక శ్రద్ధ..

స్థానిక ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆలయ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు. 72 గోవులతో ఉన్న గోశాలను రూ.12.24లక్షలతో, భక్తులు పొంగళ్లు పొంగించుకునేందుకు రూ. 4.50లక్షలతో షెడ్డు నిర్మించారు. రూ. 44.73లక్షలతో సువిశాలమైన భోజన, రూ. 14.99లక్షలతో కేశ ఖండన శాలలు నిర్మించారు. పుట్ట బిల్డింగ్‌కు రూ.27లక్షలు, గోశాల నుంచి దేవాలయం వరకు రూ.5లక్షలతో సీసీ రోడ్లు, అండర్ డ్రైయినేజీకి రూ.35లక్షలు కేటాయించి, నిర్మాణాలు పూర్తి చేశారు. ప్రభుత్వ విప్ పీఆర్కే ఆలోచనలకు అనుగుణంగా ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీగిరిరాజు నర్సింహబాబు ఆలయ అభివృద్ధికి చర్యలు తీసుకున్నారు. ప్రతి ఆదివారం అమ్మవారికి సుప్రభాత సేవ, బిందె తీర్థం, నక్షత్ర హారతి, చండీహోమం, సాయంత్రం పల్లకి సేవ నిర్వహిస్తున్నారు.

బృహత్తర ప్రణాళికకు ఏర్పాట్లు..



ఆలయం ముందు రూ.2.50 కోట్లతో ఐదు అంతస్తుల రాజగోపుర నిర్మాణానికి స్థపతి పరమేశ్వరప్ప పర్యవేక్షణలో స్థల పరిశీలన పూర్తయ్యింది. రూ.1.20కోట్లతో 20 కాటేజీల నిర్మాణానికి ప్రణాళిక సిద్ధం చేస్తున్నాం. ఆలయం 10.50 ఎకరాల విస్తీర్ణంలో నిరంతరం 32 సీసీ కెమెరాలతో 24గంటలూ పర్యవేక్షిస్తున్నాం.

– ఈఓ శ్రీగిరిరాజు నర్సింహబాబు